**SET – 4**

**Series : GBM/C**

**Code No. 7**

**Roll No.** | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains **4** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **12** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minutes time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

collegedunia.com
India's largest Student Review Platform

# TELUGU
# తెలుగు

సమయం : **3** గంటలు] [మొత్తం మార్కులు : **100**

*Time allowed : **3** hours]* *[Maximum marks : **100***

## విభాగం - ఎ

1\. (అ) ఈ క్రింది వానిలో **ఒక** దానికి గణ విభజన చేసి, పద్య లక్షణాలతో సమన్వయం చేయండి. **1 × 5 = 5**

(i) ఆలసి తస్మితాస్య లలితామల కోమల చంచలాల సా

(ii) అంచబోదలు మోదమారంగ జక్కిళ్ళు
గొట్టుచు నెలదూడు కొనలు సలుప

(ఆ) క్రింది ఏవేని **రెండింటి**లోని అలంకారాలను గుర్తించి, లక్షణాలతో సమన్వయం చేయండి. **2 × 5 = 10**

(i) బెజవాడ నందలి ఎండలు అగ్నిజ్వాలలా అన్నట్లున్నవి.

(ii) అభిమన్యుని మరణవార్త విని పాండవులంతా దుఃఖసాగరంలో మునిగిపోయారు.

(iii) ఓరాజా ! నీవు దాతవై యుండగా మేము కల్పవృక్షము నాదరింపము.



collegedunia.com
India's largest Student Review Platform

2. ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగు లోనికి అనువదించండి. **1 × 7 = 7**

Moral courage gives impetus to physical courage. However, brave a person may be, he cannot do a brave act until and unless he has moral courage. Social service, welfare of fellow beings and rendering help to the weak and the needy require moral courage. To save a child from the stormy river or blazing fire moral courage is needed. Physical courage can only be used for the service of others, if one has moral courage to do so. It is only the inner voice of the soul that urges a person to understand risks and dangers for the sake of others. This urge comes due to moral courage. Cleanliness, devotion to duty, and obedience to rules of the society-these are helpful in developing a clean soul. It is the purity of our soul that is the real source of moral courage.

## విభాగం - బి

3. క్రింది గద్యాంశం చదివి, దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 2 = 10**

తెలంగాణా ప్రాంతంలో మహిళాభ్యుదయానికి, సాంఘిక దురాచారాల నిర్మూలనకు అవిరళ కృషి చేసిన వ్యక్తి శ్రీమతి యల్లాప్రగడ సీతా కుమారి. ఆమో మంచి వక్త. బహిరంగ సభలలో స్త్రీ సంక్షేమం, సంఘ సంస్కరణలపై తన గంభీరోపన్యాసాలతో సభాసదులను ముగ్ధులను చేసి అశేష ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు.

సీతాకుమారి గారు 1911 జనవరి 1న జన్మించారు. భర్త నారాయణరావు గారి ప్రోత్సాహమే ఆమెను మహిళాభ్యుదయంలో ముందుకు నడిపింది. 1932 ఖమ్మం పట్టణంలో జరిగిన మూడవ నిజాం రాష్ట్ర ఆంధ్ర మహా సభల సందర్భంలో ఆమె తన అధ్యక్ష ఉపన్యాసంలో ఆనాటి హిందూ సమాజంలోని దురాచారాలు, దుష్ట సంప్రదాయాలను నిశితంగా విమర్శించడం, సనాతనవాదుల అభివృద్ధి నిరోధక చర్యల్ని ఖండించడం విన్న ఆనాటి సభాసదులు సంభ్రమాశ్చర్యాల్లో మునిగిపోయారు.

బాల్యవివాహాలు నిషేధించాలనీ వితంతు వివాహాలు జరిపించే కార్యక్రమాలు చేపట్టాలనీ, స్త్రీ విద్యా వ్యాప్తికి కృషి చేయాలనీ, బాలికా పాఠశాలలు నెలకొల్పాలనీ గోషా పద్ధతికి స్వస్తి చెప్పాలని తీర్మానాలు చేయించి ఆ సభలోనే ఆమోదింప చేశారు.

స్వదేశీ ఉద్యమంలో, ముఖ్యంగా ఖద్దరు ప్రచార కార్యక్రమంలో ప్రముఖ పాత్ర పోషించారు. హైదరాబాదు, సికిందరాబాదు నగరాల్లో ప్రతి ఇంటికి వెళ్ళి ఖద్దరు విక్రయించారు. ఆనాటి నుంచి ఆమె జీవితాంతం ఖద్దరు వస్త్రాలే ధరించారు. మద్యపాన నిషేధం, అస్పృశ్యతా నివారణ వంట సంస్కరణ కార్యక్రమాలు చేపట్టారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం జరుగుతున్నపుడు కొందరు దుండగులు లక్కిరెడ్డిపల్లిలో స్త్రీలపై అత్యాచారాలు చేశారు. ఈ అత్యాచారాల్ని నిర్మూలించడానికి ఏర్పరచిన కమిటీలో ఈమె సభ్యురాలుగా ఉండి సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించారు.



collegedunia
India's largest Student Review Platform

ఈమె మంచి వక్తయేకాక మంచి రచయిత్రి కూడా. గోలకొండ పత్రికలో స్త్రీల హక్కులు, సంఘ దురాచారాల గురించి ఎన్నో వ్యాసాలు రాసి ప్రజా చైతన్యానికి పాటుపడ్డారు. సంఘసేవా పరాయణురాలు దేశభక్తురాలు అయిన సీతాకుమారి 1987 జనవరి 2న పరమపదించారు.

**ప్రశ్నలు :**

(i) సభాసదుల ఆశ్చర్యానికి కారణం ఏమి ?

(ii) మహిళా అభ్యుదయానికి సంబంధించి సభలో చేసిన తీర్మానాలు ఏవి ?

(iii) స్వదేసీ ఉద్యమంలో భాగంగా సీతాకుమారి గారు ఏం చేశారు ?

(iv) ప్రజాచైతన్యం కోసం సీతాకుమారి గారు ఏవిధంగా పాటుపడ్డారు ?

(v) 'నిరంకుశ' అనే పదం పైవచనంలో ఏ అర్థంలో ప్రయోగింపబడింది ?

**విభాగం – సి**

4. ఈ క్రింది వానిలో ఏదైనా **ఒక** విషయాన్ని గురించి **రెండు వందల** పదాల్లో వ్యాసం రాయండి.

**1 × 10 = 10**

(i) వన సంరక్షణ – మానవాభ్యుదయం

(ii) కాశ్మీర్ సమస్య

(iii) భారత దేశం – లింగవివక్ష

(iv) సాంకేతిక ప్రగతి

**విభాగం – డి**

5. క్రింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాల్ని రాయండి. **1 × 4 = 4**

(i) అంతే ! వాడు ఏడుపు లంకించుకున్నాడు.

(ii) మొన్న మొన్న తెలుగునాట ఊటలూర్చిన ఒక రసధుని అంతరించిపోయింది.

6. క్రింది వానిలో **రెండింటికి** సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(i) గోల్కొండ ప్రభువుల సాహిత్య సేవ వివరించండి.

(ii) యజమాని యొక్క ముసలి తండ్రిని గూర్చి విశదపరచండి.

(iii) లేపాక్షి శిల్ప సౌందర్యాన్ని, గోదావరి నదిని గూర్చి బాపిరాజు చేసిన వర్ణన తెల్పండి.

7. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి. **1 × 8 = 8**

(i) పైపంట నాటిక నామౌచిత్యాన్ని పేర్కొనండి.

(ii) కొమరయ్య పాత్ర స్వభావాన్ని వివరించండి.



collegedunia India's largest Student Review Platform

8. క్రింది వానిలో ఒక పద్యాన్ని పరిచయం చేసి అన్వయ క్రమంలో ప్రతిపదానికి అర్థం వ్రాసి తాత్పర్యాన్ని పేర్కొనండి. **1 × 8 = 8**

(i) తడవేలోరి పుళిందరాజ ! చను మధ్యాహ్నంబు డయంగన
య్యెడు నీవేళ శివార్చనంబునకుమాకేకాంతమై యుండగా
బడు నీవుం గడు డస్సినాడ వటవీ పంక్తి ప్రచారంబులన్
విడు కోపంబిదె శాంతి గైకొనుము వాగ్వివాదమింతేటికిన్

(ii) ఈసును గోపము న్మది వహించి పులోమజ వేడి మాటకై
గాసిలి మేన సొమ్ముడిపి కన్నుల ( గ్రమ్మెడు నీట( జందనం
గోసరిలంగ (జేసి శిరమొయ్యన వంచి కపోలపాళిపై(
జే సమకొల్పి యొక్క యెడ( జింతులుచుండెడు నంతలోపలన్

9. క్రింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాల్ని రాయండి. **1 × 4 = 4**

(i) రాత్రి వచ్చిన చుట్టంలా తిష్ఠ వేస్తుంది తీరిగ్గా

(ii) కాలువై కన్నీరు కార కండ్లపై రెండు చేతులాడ

10. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి. **1 × 8 = 8**

(i) నగరంలో కురిసే వాన వల్ల ప్రజలు ఎదుర్కొనే సమస్యలు వివరించండి.

(ii) సత్యభామను శ్రీకృష్ణుడు ఓదార్చిన విధం తెల్పండి.

11. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. **1 × 8 = 8**

(i) శతక లక్షణాల్ని తెల్పి ఏదైనా ఒక నీతి శతకాన్ని పరిచయం చేయండి.

(ii) నవల స్వరూపాన్ని తెల్పి వికాస దశను వివరించండి.

12. క్రింది రెండు ప్రశ్నలకు క్లుప్తంగా జవాబివ్వండి. **2 × 4 = 8**

(i) తిరుపతి వేంకటకవుల పద్యరచనా కౌశలాన్నిపేర్కొనండి.

(ii) కందుకూరి వారి సాహిత్య సేవను విశదపరచండి.

(iii) ధూర్జటి భక్తి తత్త్వాన్ని పరిచయం చేయండి.

---



collegedunia India's largest Student Review Platform